మహాప్రస్థానం

శ్రీశ్రీ

శ్రీ శ్రీ ప్రచురణలు
1, సౌత్ బ్యాంక్ రోడ్, మంద[illegible]
చెన్నై - 600 028

Sri Sri - *Mahaprasthanam*
First Edition : 1981 Printed in London

హెచ్చరిక

ఈ పుస్తకంలో ఏ అంశాన్నైనా, ఏ రూపంలోనైనా, ఎవరైనా ముందుగా ప్రచురణకర్తల నుండి లిఖితపూర్వక అనుమతి పొందకుండా వాడుకోవడం కాపీరైట్ చట్టరీత్యా నేరం.

శ్రీ శ్రీ ప్రచురణలు : 3

శ్రీ శ్రీ ప్రచురణలు
మొదటి ముద్రణ : మే, 2000

ప్రతులు : 1000

© శ్రీమతి సరోజా శ్రీ శ్రీ & ఎస్.వి. రమణ (జూనియర్ శ్రీ శ్రీ)

వెల రూ: 100-00

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4-1-435, విజ్ఞానభవన్,
బ్యాంకు స్ట్రీట్, హైదరాబాదు-500 001.
విశాలాంధ్ర బుక్ హౌస్
హైదరాబాదు, (సుల్తాన్‌బజార్, అబిడ్స్),
విజయవాడ, అనంతపురం, విశాఖపట్నం,
హన్మకొండ, గుంటూరు, తిరుపతి, కాకినాడ.

విషయసూచిక (పేజీ

విషయసూచిక	పేజీ
నా మాట	నాలుగు
బాపు మాట	పదమూడు
యోగ్యతాపత్రం–చెలం	పదిహేను:
అంకితం (కొంపెల్ల జనార్దనరావు కోసం)	1
మహాప్రస్థానం	7
జయభేరి	11
ఒక రాత్రి	14
గంటలు	15
ఆకాశదీపం	18
ఋక్కులు	21
అవతారం	22
బాటసారి	24
ఆశాదూతలు	27
ఐ	28
శైశవగీతి	29
అవతలిగట్టు	33
సాహసి	34
కళారవి	35
భిక్షువర్షీయసి	36

(కింద

ఒక శ్రేణంలో 38

పరాజితులు 40

ఆఁ! 41

ఉన్మాది 42

స్వర్ణ పత్ర కవిత 45

అద్వైతం 46

నావ 49

అగ్నిదహనం 50

సన్న్యాసం 51

ఒక్కనాటి 56

ప్రతిజ్ఞ 58

మేఘ తాపం 62

కవితా! నీకైతేం 64

నవకవిత 73

దేవ పుత్రులు 75

జ్వాలా తోరణం 81

మానవుడా! 83

సంధ్యా సమస్యలు 88

దేవతారకలు 89

పుట

కేక	90
పేదలు	93
గర్జించు రైతన్న	95
నిజాం గాన్	99
నేతలు	100
ఎగసిన్నాళ్ళని రక్తపత్రాలు	103
ఉద్యమ తెలంగాణ క్రమశిక్ష	111

నా మాట (రాయని

లండన్ నగరంలో వెలువరిస్తున్న "వీక్
కాం(ద్రి) ప్రసారాల" నిమిత్తం నా "మనస్తత్వం"
గీతాలను వినిపించాల్సి రాసి, నా కంఠస్వరంతో
ఉన్న cassette లో పాడి, నా పాటలకు స్వర
కల్పన చేసిన గీతాలను facsimile రూపంలో
వినిపించే సందర్భంలో సంగీతంలో
ఏదైనా చెప్పమని ప్రసారకర్త ఆకాశవాణి
మాజీ డా. కృష్ణమూర్తి నన్నడిగారు.
చెప్పేది పెండ్యాల మొగల్తూరు పదాలన్నీ పరి
చెప్పుమన్నారు. "నా ఇష్టం తెలుసుకో విని
పించాలన్నదే నా కోరిక." సరే, "అన్నాన్నేను.
ఈ ప్రసారాల పెండ్యాల రచన వెనక
కథ ఒక లాగా నేను వ్రాయించేను. ఇక్క
డైనా దాని పరిస్థితి విలువ దాని సంగీతా
నికి. అందుకే ఇదే మనుష్యుడైన వారి అనుభవ
పాట్లు రాసుకున్నారు. "ప్రగతి" పాఠ పత్రిక
లో నేను రాసిన "ప్రజా" (ప్రత్యూష:
ప్రయాణం) అనే పేరుతో చిత్ర దర్శకుడు అనే
పం. సి. విశ్వనాథ్, "మొగల్తూరు సంపాదకత్వ

శ్రీమతి

మహాప్రస్థానం గీతాలు మరి ఎవరెవరికి నచ్చక
పోతే నేనంటాను. కాని ఎంతోమందికి నచ్చు?"
అని ప్రశ్నిస్తారు. అందుకు నా జవాబు, "నా
సాహిత్యం నా నమ్మకాలు ఉంటాయి" అని!

[illegible] ప్రపంచా
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] "జగన్నాథుని రథచక్రాలు" వర
కూ. మహాప్రస్థానం గీతాలు [illegible]
[illegible] "కవితా! ఓ కవితా!
[illegible]
"[illegible]" [illegible] "[illegible]
[illegible]" [illegible]
"[illegible]" [illegible]

[SA]RASWATA NIKETANAM
ACC

(శ్రమ

అయింది. [illegible]

“[illegible]” పూర్తిచేశాను. మరుసటి నెల “ప్రారంభ”లో ఇది వెలువడింది.

1940లలోనే “మహాప్రస్థానం” [illegible] సిద్ధం చేశాను. [illegible] (1938లో 25 ఏళ్ళు) “[illegible]!” [illegible] తర్వాత 1950 నాటికి [illegible] ముద్రణ [illegible] “[illegible]” [illegible] మొదటి ముద్రణ వెలుగు చూసింది. [illegible] నవలల్ని [illegible]. జేమ్స్ జాయిస్ Ulysses [illegible] నవలల్ని [illegible] పాఠకుల [illegible].

ఆ తర్వాత “మహాప్రస్థానం” ముద్రణలు విశాలాంధ్ర ప్రచురణల [illegible] [illegible] జరిగాయి. [illegible]

ననుకున్నాను. దానికి శ్రీ పురిపండా [illegible]
[illegible]: "మహాప్రస్థానం [illegible]
తెలుగులో వచ్చిన ఏకైక మహాకావ్యం." [illegible]
[illegible] అన్నారు: "నాకు తెలిసినంత మట్టుకు మరే
భారతీయ భాషలోనూ 'కవితా! ఓ కవితా!' వంటి
గొప్ప గీతం లేదు" అని. [illegible]
[illegible]. ఇది నా సొంత డబ్బా. [illegible]
[illegible]. కవితా ప్రస్థానం [illegible]
[illegible] కనీ వినీ ఎరగని [illegible] నిజం!

ఒక మారు గోరాశాస్త్రి నాతో, "శ్రీశ్రీ! నువ్వు [illegible]. నా ద్వేషం మాత్రం నిజం! [illegible] "అన్నారు." "నా ద్వేషం [illegible]!" అన్నాను.

"మహాప్రస్థానం" గీతాలన్నీ 30 లలో రాసాను. ("నిజంగానే," "కళ్ళు తెరిచా!" 41లో, "నేను" 47లో రాసాను.) 30 నుంచి 40 దాకా సాగిన దశాబ్దాన్ని పశ్చిమదేశాలు Hungry Thirties అంటారు. అప్పుడే [illegible]

([illegible]

రంభమైన ఆధునిక సాంఘిక ప్రగతిసంఘాల
కొనసాగింది. (ఇక్కడ సామాన్య పాఠకులకు తెలియవచ్చు)
ఆ దశాబ్దంలోనే తెలుగు ప్రగతిశీల కవిత్వం
తరాలన్నింటిగా స్త్రీలను ఉంచుకున్నది సాగింది.
ఆదర్శ, స్వాతంత్ర్య, దేశభక్తి, దేశాభిమానాలు,
స్త్రీ జాగృతి మొదలైన వాటి గురించి రచన
చేసింది ఆనాటి కవులు. ఇందులో స్త్రీల
దేశభక్తి మొదలైన ఉద్యమాలు తెలుసు
తెలుసుకుంది. ఇప్పటి ప్రగతిశీల సంఘ
సంఘ ప్రగతి కవులు సాగి ప్రచురించారు.
ఈ సాహిత్యాన్ని పరిశీలించి నేను గ్రహించింది,
గ్రంథాలు రచనలు "సాంఘిక సాహిత్య
ఉద్యమం, దేశభక్తి కవిత్వం" మొదలైన
ఆ కాలానికి చెందిన ఉద్యమాలు
తెలుసు. ఇప్పటికీ తెలుగు
మాతృభాష, సంఘ ప్రగతి కవులు
సాహిత్యం, సాంఘిక స్త్రీ ఉద్యమాలు
నాటి నాటక స్త్రీలు తెలుసుకుంది.
ఇటీవలి మాత్రం నిష్క్రమం. 1933 లో "నేను

[illegible]

దైవం ప్రపంచాన్ని [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

[illegible]

[illegible]

Classicism గురించి Herbert Read ఇలా అన్నాడు: "Classicism, let it be said without further preface, represents for us now, and has always represented, the forces of oppression. Classicism is the intellectual counterpart of political tyranny. It was so in the ancient world and in the medieval empires; it was renewed to express the dictatorships of the Renaissance and has ever been the official creed of capitalism."

[illegible]

(ప్రియంగా

మంచి తెలుగు. డైరీ రూపంలో రాయబడ్డ కవిత. నా కవిత్వం నచ్చినట్లున్నది. కాన్ని "విప్లవం" అంటున్నారు.

"మహాప్రస్థానం" లో [illegible] మూ, విప్లవ వాదాలూ ఉన్నాయి. విప్లవసాహిత్యం కూడా. "విప్లవ సాహిత్యం" అంటే ఏమిటి? నా సాన్నిహిత్యాన్ని [illegible] వేరే విప్లవం కాదే!

ఇక నా మాట. ఇక నా బెంగళూర్ ప్రయాణం [illegible]

తెలుపుతూ,

ఉంటాను. శ్రీ శ్రీ.

పునశ్చ: నేను ఎన్నుకున్న "మహాప్రస్థానం" లోని కవితలు. [illegible] చేసింది. [illegible] (సంపూర్ణ [illegible]) లను chronological order లో [illegible]. [illegible] "మహాప్రస్థానం" [illegible]; "[illegible]" [illegible].

బెంగళూర్,
15-12-'80

శ్రీ శ్రీ.

బాపు మాట (పరమాణ

నవయుగ కవితకు శ్రీకారం చుట్టిన కవి శ్రీరంగం శ్రీనివాసరావు గారు. ఛందోబంధోబస్తుల్ని ఛేదించే ముందు వాటిపై, మాటపై తన పలుకుబడిని నిరూపించి, ప్రభుత్వం స్థాపించి, అదీ ఇదీ తెలుసు నాకు - ఇవే మంచి మీకు - అని సాధికారంగా ప్రకటించి జెండా ఎగరేసిన విప్లవకవి శ్రీశ్రీ. రేపటి రోజుకు ఊపిరి శ్రీశ్రీ. ఈ తెలుగువాడి జీవనాడిని, మాటవాడిని కవితవేడిని లోకమంతటా సహృదయాలలో పలికించే ఉద్యమపు మహాప్రస్థానం - విదేశాంధ్ర ప్రచురణల ఈ ప్రచురణ.

మన దేశంలో రెండు శతాబ్దాలు జెండా ఎగరేసి వించిన దేశంలో - ఇండియన్ జెండా - కాదు - తెలుగు జెండా ఎగరేస్తున్న గూటాల కృష్ణమూర్తిగారికి, మహాకవి శ్రీశ్రీ గారికీ —

నా జోహార్లు.

(పబ్బాయము

ఆర్థర్ రాఖామ్, రెజినాల్డ్ క్లోవర్, గిల్బర్ట్ విల్కిన్సన్ E.H షెపర్డ్, ఇల్లింగ్‌వర్త్ వంటి 'గీతో'పనిషత్ అథారిటీలు, పసిబిడ్డల కోసం ఫెయిరీ టేల్స్ నించి బ్రహ్మాండం దాకా అద్భుతమైన 'గీతా'రచనలు చేసి సిద్ధులై, జగత్ప్రసిద్ధులై, చిత్రకళకు పెద్దబాలశిక్షలై వేద్యులై, చిరంజీవులై విలసిల్లే గురుతుల్యులు వెలసిన దేశంలో అచ్చయే ఇంకో గొప్ప పుస్తకానికి నేను బొమ్మలు గీయడం నా అదృష్టం.

నిన్న, నేటి యురోపియన్ చిత్రకారుల చరిత్ర ఆకళించుకున్న కృష్ణమూర్తిగారు నాకు ఇంత గొప్ప గౌరవం ఇచ్చినందుకు అనేకానేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను

బాపు

పదిహేను

యోగ్యతా పత్రం

ఇది మహాప్రస్థానం సంగతి కాదు. ఇదంతా చలం గొడవ. ఇష్టంలేనివాళ్ళు యీ పేజీలు తిప్పేసి (దీంట్లో మీ సెక్సుని ఉద్రేకించే సంగతులు ఏమీ లేవు) శ్రీ శ్రీ ఆర్ణవంలో పడండి. పదండి ముందుకు. అగాధంలోంచి బైలుదేరే నల్లని అలలు మొహానకొట్టి, ఉక్కిరి బిక్కిరై తుపానుహోరు చెవులు గింగురుమని నిల్చిన కాళ్ళకింది భూమి దొలుచుకుపోతో వుంటే, ఆ చలమే నయమని వెనక్కి పరిగెత్తి చూస్తారు.

తన కవిత్వానికి ముందుమాట వ్రాయమని శ్రీ శ్రీ అడిగితే, కవిత్వాన్ని మెచ్చేవాళ్ళు తన దగ్గర లేరన్నాడు చలం. 'మెచ్చవద్దు అనుభవించి, పులకరించ'మన్నాడు శ్రీ శ్రీ.

చలం చూశాడు, మాట్లాడాడు. కాని శ్రీ శ్రీ ని ఎరగడు. రుక్మిణీనాథశాస్త్రి ఒక ఉదయం వచ్చి –

"ఇదేమిటి, ఈ మూల స్త్రీ ల కోసం ఇట్లా మూలుగుతున్నారు? శ్రీ శ్రీ పద్యాల వేగంతో ప్రపంచపు పాత దుమారమంతా వూడ్చుకుపోతో వుంటే!"

"హృదయాల మీది పెంకులు పగిలిపోతున్నాయి, బైట వినబడుతున్నాయి. ఇట్లారండి, రోడ్డుమీదికి" అన్నాడు.

అంతవరకు శ్రీ శ్రీ కవిత్వాన్ని ఎరక్కపోవడం చలంలో క్షమించతగిన విషయం కాదు. కాని చాలా వాటికి క్షమించాలి చలాన్ని.

కవిత్వాన్ని, ముఖ్యంగా తెలుగు కవిత్వకన్యల్ని చూస్తే చలానికి *Impatience*, అనుమానం. శబ్దసౌందర్యంతో తృప్తిపడి సంతోషించమనిందే కాని, చెప్పేదానికి అర్థం వెతకడం అవివేకం అని. కాని నీరసపు కళాచతురులుమల్లే అందాన్ని దూరంనించి చూచి సంతోషించి, విచారించి, తప్పుకోడం చలానికి చాతకాదు. తను చెప్పదలచుకున్న సంగతి తనకే స్పష్టంగా తెలీనప్పుడు తన చాతగానితనాన్నీ, అర్థ అస్పష్టతనీ ఛందస్సు చీరల వెనకా, అలంకారాల మధ్యా, కఠినపదాల బురఖాలలోనూ దాచి మోసగించాలని చూస్తాడు కవి – ముఖ్యంగా సహజ సౌందర్యం తక్కువైనప్పుడు! సులభంగా, సూటిగా చెప్పేసి, ఇంత ధ్యానానికీ, మౌనానికీ, కార్యాలకీ, విజయాలకీ వ్యవధి నివ్వరాదా అని చలం కోర్కె, ఆ పని స్త్రీ లూ చెయ్యరు, దేశనాయకులూ చెయ్యరు, కవులూ చెయ్యరు – ఒకే, శ్రీ శ్రీ తప్ప. కవిత్వంలోనూ, జీవితంలోనూ *economy of words and thoughts* లేకపోవడం దేశభక్తికన్న హీనమైన పాపం. ఆత్మలోకంలో దివాళ.

తనకీ, ప్రపంచానికీ సామరస్యం కుదిరిందాకా కవి చేసే అంతర్, బహిర్ యుద్ధారావమే

కవిత్వమంటాడు చెలం. అందువల్లనే దిక్కుల్ని, దేవుల్ని అధికారుల్ని వూగించి ప్రశ్నించే శ్రీ శ్రీ పద్యాలు అంత అభిమానం చెలానికి. నెత్తురూ, కన్నీళ్ళూ తడిపి కొత్త *Tonic* తయారుచేశాడు శ్రీ శ్రీ యీ వృద్ధ ప్రపంచానికి.

హృదయం ఎలా కంపిస్తే ఆ కంపనకి మాటల రూపాన్ని యివ్వటం అతనికే తెలుసు, మాటల్ని కత్తులూ, యీటెలూ, మంటలుగా మార్చటం అతనికే చేతనవును. పద్యాలు చదువుకొంటే, ఇవి మాటలు కావు, అక్షరాలు కావు – ఉద్రేకాలు, బాధలు, యుద్ధాలు – అతని హృదయంలోంచి మన హృదయంలోకి *direct* గా పంపిన ఉత్సాహాలు, నెత్తురు కాలవ అనిపిస్తుంది.

ఎందుకంటే –

కృష్ణశాస్త్రి తన బాధని అందరిలోనూ పలికిస్తే శ్రీ శ్రీ అందరి బాధనూ తనలో పలికిస్తాడు.

కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ. ప్రపంచపు బాధ అంతా శ్రీ శ్రీ బాధ.

(2)

శ్రీ శ్రీ కవిత్వము, పాల్ రోబ్సన్ సంగీతమూ ఒకటే రకం అంటుంది సౌరిస్. ఆ రెంటికీ హద్దులూ, ఆజ్ఞలూ లేవు, అప్పుడప్పుడు లక్షణాలనూ, రాగాలనూ మీరి చెవి కీర్రుమనేట్టు ఇద్దరూ అరుస్తారు. ఏమీ రసం లేకుండా *flat* గా ఎక్కడికో, ఏమీ చేతకాని వాళ్ళమల్లే జారిపోతారు. కాని ఆ అరుపుల్లో, చీకట్లో మొహాలు, తోకలూ కనపడక నెమ్ముకునే ప్రజల రొద, గాలిదెబ్బల కింద ఎగిరిపడే సముద్రపు తుపాను గర్జనం, మరఫిరంగుల మరణధ్వానం గింగురుమంటాయి. కంఠం తగ్గించి వినపడకుండా తగ్గుస్థాయిలో మూలిగారా, దిక్కులేని దీనుల మూగవేదన, కాలికింద నలిగిన చీమల కాళ్ళువిరిగిన చప్పుడు, నీళ్ళులేక ఎండుతున్న గడ్డిపోచ ఆర్తనాదం వినిపింపచేస్తారు. బుద్ధివున్న వాడెవ్వడూ అతనిది సంగీతమని కాని, ఇతనిది కవిత్వమని కాని ఒప్పుకోడు; ఒప్పుకోటమూ లేదు. ఎందుకంటే యీ యిద్దరి *appeal* బుద్ధిని, వివేకాన్ని, కళానిబంధన్ని మించిన ఏ అంతరాళానికో తగులుతుంది – ఆ అంతరాళం అనేది వున్నవాళ్ళకి. కీర్తి మర్యాదల్ని డిగ్రీలతో కొలుచుకుంటో అగచాట్లు పడి కులికే మనుషులకి ఆత్మ ఎన్నో మందపు ఇనపపొరల వెనక అణిగి చచ్చి, కొనవూపిరితో ఆరిపోలేక మిణుకు మిణుకు మంటో వుంటుంది. అటువంటివాళ్ళకి ఉత్త అర్థంలేని న్యూసెన్సుగా తోస్తాయి శ్రీ శ్రీ పద్యాలు. సొంత ఇళ్ళూ, అణగారిన భార్యా, ప్రతి సంవత్సరం పై క్లాసులోని కెళ్ళే కొడుకూ,

bank-account, కొట్టిపోని ఆవృతో తృప్తిపడే సంసారులు శాంత హృదయాల మీదినుంచి యీ గీతాల్లోని ఉద్రేక ఉత్సాహాలు విశాఖపట్నం సముద్రంలో నల్లరాళ్ళమీద అలలు విఫలమైనట్లు దొర్లిపోతాయి. తాంబూలం వేసుకుంటో, పుస్తకాన్ని మూసిపెట్టి "దేనికోసం? ఎందుకు? ఏమిటి కావాలంటాడు? ఏమిటి ఈ వేదన పాపం?" అని కొంచెం ఆలోచిస్తారేమో!

ఇదీ సాధారణంగా కవ్వెర్లు రీడర్ల సంగతి.

కవుల సంగతి వేరు. ఉత్తమ కవిత్వం ఎప్పుడు ప్రచురిత మవుతుందా అని వెయ్యికన్నులతో కనిపెడుతూ వుంటారు. కనపడ్డదా, ఆనాటినుంచి అతి శ్రద్ధగా ఆ కవిత్వాన్ని గురించీ, కవిని గురించీ ప్రచారం మొదలు. సారస్వత పోషకులతో ఉచితులతో ఎట్లాగో ఓలాగు ఆ కొత్త కవిత్వాన్ని సంభాషణలోకి తీసుకువచ్చి వ్యక్తి కాల పరిస్థితులను బట్టి చప్పరించడమూ - తమ కావ్యాలనించో, ఇతర కావ్యాలనించో, సంగ్రహించబడిన దనడమూ - విప్లవకారణ మనడమూ -నిర్జీవమనడమూ - కవిని గురించి చాలా *righteous indignation* తోనో, జాలిపడుతోనో, చాలా సానుభూతి, దయా వున్నట్లు ప్రస్తావించడమూ వీళ్ళ టెక్నిక్.

"శ్రీ శ్రీ కవిత్వాన్ని గురించి మీ అభిప్రాయం చెప్పండి" అని కవిని అడిగారా, అతను "దానికేం చాలా బావుంటుంది. ఓ బాగా వ్రాస్తాడు. నేను అతన్ని కూడా బాగా ఎరుగుదును. నా అభిప్రాయం ఏమిటంటే -" అన్నాడా, అతను చాలా సన్నిహిత ప్రియమిత్రుడన్నమాట కవికి. చిరునవ్వుతో శ్రీ శ్రీ విషయమై మీ కళ్ళలో కారం కొట్టి పోతున్నాడు. పొగడ్తలతో మీ నోట్లో విషం కక్కిపోతున్నాడు జాగ్రత్త!

శ్రీ శ్రీ కవిత్వానికి *Motive springs* చూపుతాడు ఆ మిత్రుడు. తప్పదు.

"ఆకలిపాటు... కటిక దరిద్రుడు అతను - తిండిలేక వీధులు తిరిగాడు... పాపం" అంటో ప్రపంచపు సరిహద్దుల్ని వూగించాలని ప్రయత్నించే అతని హృదయోద్రేకాన్ని *explain* చేస్తాడు.

నిజమా? నిజమైతే శ్రీ శ్రీ "ఆకలేసి" నక్షత్రాలు అదరిచూసే "కేకలేశాడు."

ఈ కవికి ఆకలివేస్తే రా - గారి యింటికెళ్ళి శ్లాఘించి భత్య ఖర్చు తెచ్చుకుని, భోజనం చేసి ప్రియురాలి మీద గీతం వ్రాశాడు.

అబద్ధాలతో, స్తోత్రాలతో, వంచనలతో, అనుకూల దుష్ప్రచారంతో, ఆత్మశ్లాఘనలతో దేశంమీదపడి బతుకుతున్న యీ *Parasite* కవిరేణ్యులు శ్రీ శ్రీ ని విమర్శించడానికి సాహసిస్తున్నారు. 'అభివృద్ధికి తగినవాడవ్వ' అని ఆకాశమంత ఎత్తుగా వుండే అతని వీపుతట్టి చూస్తున్నారు.

పద్దెనిమిది

ప్రపంచంలో ఈనాడు ప్రతిదేశంలోనూ నూతన యుగధర్మాన్నికోసం ధర్మయుద్ధం చేసే వీరులు ఈనాడూ పడుతున్న ఘోరమైన అగచాట్లు చూస్తే, అనాదిగా తనకోసం ప్రయత్నించే *dreamers* మీద ఈలోకం వర్షిస్తున్న కర్కశత్వం, వరించి ఆవేశించి *rotten channels* యీనాటి సారస్వత సభాపతులు.

తాము బతికివున్న కాలంలో పాత వాంగ్మయం మీద తిరగబడ్డ యీ బతికివున్న శవాలు ఈనాటికీ తాము ముప్పైయేళ్ళక్రింద చేసిన తిరుగుబాటు ఇతరుల ఖర్చుమీద కాఫీ యిప్పిస్తే ముందు *Inspire* ఐ ప్రగల్భాలు పలికే యీ రసికులు, తాము తెచ్చిన సంస్కారమే యింక సారస్వతానికి శాశ్వతావధి అని నిరూపించి, ఉప్పొంగి తెలుగు ప్రపంచాన్ని పావనం చెయ్యటానికి మీదికి ఉరికే భగీరథ ప్రవాహాన్ని తోసి రబ్బిష్ చెత్తల కట్టలతో ఆపాలని ప్రయత్నిస్తున్నారు.

మద్రాసు బస్సుల గోలల మధ్య ఓసారి "శ్రీ శ్రీ ఇప్పుడు వ్రాస్తున్న క్రొత్తవాటికే ప్రజలు ఇంకా అలవాటు కాలేదే. ఇంకా యీ స్యూరియలిజం తెస్తే అసలు గాభరా పడి చదవటమే మానేస్తారేమో!" అన్నాడు చెలం. *man of little faith.*

శ్రీ శ్రీ ఏం జవాబు చెప్తేనేం! మానవజాతిని ఉద్ధరించటానికి కొత్త మతాన్ని కనిపెట్టిన ప్రవక్తవలె చిరునవ్వు నవ్వాడు. తన వ్రాతలు అంగీకారాన్ని పొందేందుకు ఇరవైయేళ్ళ తర్వాత ఇంకా ఆశ వదలక కాచుకొనివున్న చెలం మానవత్వం మీద శ్రీ శ్రీ కి వున్న గాఢవిశ్వాసాన్ని చూసి తలవొంచాడు.

శ్రీ శ్రీ కవిత్వాన్ని *analyse* చేసి, ముక్కల కింద వత్తిచూపి, కవి, మనిషి శైలీ, భావం, కవిత్వం, ఛందస్సు, ఎదిరింపు, కొత్తపోకడలు, పాత *Influences* అంటో వాటి శ్రేష్ఠత్వాన్ని *explain* చెయ్యటానికి చెలానికి అధికారమూ, అర్హత లేవు. చెలానికి విమర్శ చాతనైతే, కొత్త వ్రాతల్ని పాత పత్రికల్లో చీల్చి, చెండాడి గొప్పతనం లేదని నిరూపించి, ఘనత సంపాయించి, సంవత్సరానికోసారి నిండు భోజనాలుచేసే ఒక టౌన్ సారస్వత, కళా, నాటక, నృత్య, గాన, సినిమా పరిషత్తులలో సభ్యత్వం, ఏమో అదృష్టం అపూర్వంగా కలిసివస్తే జాయింటు సెక్రటరీకూడా సంపాయించేవాడు కాదా!

శ్రీ శ్రీ పుస్తకం కొని కోరికగా చదవండి, పద్యం పదిసార్లు చదవండి. ఏమీ అర్థం కాలేదా – ఏ యువకుడికో, భిక్షుకుడికో, *death-bed present* గా పంపండి. పారెయ్యకండి. అంతకన్నా దాచుకోకండి. తెలుగు కవిత్వాన్ని ఖండించి, దీవించి, ఊగించి, శాసించి, రక్షించే అపూర్వశక్తి మీచేతులో పుస్తకం, *pass it on.*

పదేళ్ళు ఆగండి, ఈ లోపల ఆస్తిసంపాదించటం, పిల్లల్ని కనటం, ధరలు హెచ్చటం

కాక జీవితంలో ఇంకా ఏమన్నా మిమ్మల్ని అమితంగా *influence* చేసినవి జరిగివుంటే మళ్ళీ కొత్తకాపీ కొని శ్రీ శ్రీ పద్యాల్ని చదవండి. అప్పుడన్నా అర్థమౌతుందేమో.

స్వయంగా చదవండి. చదివిన తర్వాత శ్రీ శ్రీ ని చూడాలనిపిస్తే స్వయంగా చూడండి. ఎవరి అభిప్రాయమూ అడగకండి. ముఖ్యంగా కవి అనేవాళ్ళే—చెప్పినా వినకండి.

(3)

కవిత్వపు కాలం అంతమయింది. నగలూ, అపురూపపు కళలూ, సూర్యకిరణాల్ని ఎరగని అందాలూ గతిస్తున్నట్టే కవిత్వమూ గతించింది. కవిత్వానికి కూడా తన ప్రయోజనం తానే చెప్పుకోవలసిన గతిపట్టింది. "ఈనాటి కవిత్వమంటే ఏమిటి? ఎందుకు వుంది? ఏం చేస్తోంది?" అని దబ్బరించి అడిగే తెలుగు ప్రజలకు శ్రీ శ్రీ కవిత్వం ప్రత్యుత్తరం. కొద్ది రోజుల్లో నేడు విర్రవీగేకవులు ప్రతి ఒక్కరూ శ్రీ శ్రీ నీడకింద నుంచుని తమ ఉనికిని సమర్థించుకోవలసిన గతి వొస్తుంది.

చెప్పుకో తగిన ఒక్క కవీ మన కృష్ణశాస్త్రి ఉన్నత హిమాలయ శిఖరాల్లో కురిసిన కవితా వర్షం పాయలై, దేశాలవెంట ప్రవహించి చివరకు పైడుకాలువల్లో ఇంకుతున్న సమయాన, తన భీషణాతపజ్వాలలతో ఆవిరి పొగలు ఆకాశ మార్గాన విహరింపజేసి, రక్షించాడు శ్రీ శ్రీ.

ఎవరినించి దొంగిలించామో వాళ్ళని క్షమించడం కష్టం

కృష్ణశాస్త్రి పద్యాలు చదివి, అర్థం విడదీసి, "ఏది గొప్పతనం చూపు"మంటే చూపలేకపోయినాను పూర్వం. శ్రీ శ్రీ అగ్గిపుల్లలోనూ, కుక్కపిల్లలోనూ కవిత్వం చూపమంటే చూపలేను ఈనాడూ.

అగ్గిపుల్లవంక—ముఖ్యం పుచ్చిన అగ్గిపుల్లవంక చాలాసేపు చూడమంటాను.

కుక్కపిల్లని—ముఖ్యం తల్లిచచ్చిన దిక్కులేని గజ్జికుక్క పిల్లని పెంచమంటాను.

మెరీనాలో గాలిలో ఊగే (రేడియోలేని రోజులవి) *flower-bed* పుష్పశయ్య కేసి చూస్తున్న నన్ను చూచి, "ఈ పువ్వులు పాడు పువ్వులు! ఎక్కడ చూసినా రోడ్డు ప్రక్కన అంతా ఈ పువ్వులే" అని నన్ను నిందిస్తున్న మిత్రుడికి ఏం జవాబు చెప్పగలిగాను.

"ఏమిటి వంతెన మీద నుంచుని చూస్తున్నావు?"

"సంధ్య కేసి."

"ఎవరు ఆమె?"

అంటే ఏం మాట్లాడగలిగాను?

పాత పదాలు, పిక్షన్, వర్ణనలు, అలంకారాలు, ఛందస్సు, ఉపమానాలు, పద్ధతులు, ఆచారాలు కవిత్వంలోనీ, జీవితంలోనీ ఇంక మళ్ళీ లేవకుండా వాటి నడ్డి విరక్కొట్టాడు శ్రీశ్రీ.

"ధ్వంసం చేసి రోడ్లు వేశాడు –"

"పదండి ముందుకు పదండి తోసుకు –" అంటున్నాడు.

తాము వేటిని ఎదిరించలేక ప్రతిదినమూ లొంగిపోతున్నారో, ఆ నిరంకుశాధికారుల నెత్తిమీద నాలుగు దెబ్బలు కొట్టాలని యువకులు చెంపమీద చూపే అభిమానం చాలదు శ్రీ శ్రీ కి. తామూ యింకో నాలుగు దెబ్బలు కొట్టగల శక్తిని తెచ్చుకోమంటున్నాడు మనుష్యుల్ని.

శ్రీ శ్రీ ధ్వంసం చేసిన పాత ఛందస్సుల్లోంచి పాత మూలుగులూ, *serenadings* మూర్ఛలూ, వేదాంతాలూ, మత్తులూ పోయి – దేశాలకి ఉత్సాహాలకి కదిలిపోయే యువక సైన్యాలకి, నూతన యుగ నిర్మాతలకి *background music* కింద *marching band* కింద, కొత్తరక్తాన్ని కదను తొక్కించే సంగీతం వినపట్టంలేదా, శ్రీ శ్రీ గీతాల్లో: వినపడకపోతే –

"ఎముకలు క్రుళ్ళిన, వయస్సు మళ్ళిన సోమరులారా చావండి!"

ప్రపంచం ఎట్లా పోతేనేం? మీ కెందుకులెండి.

"అదృష్టవంతులు మీరు... వడ్డించిన విస్తరి మీ జీవితం."

ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, రక్షకభట వర్గాలు, చెరసాలలు, ఉరికొయ్యలు, భావ కవిత్వం ఇవన్నీ మీ ప్రియమిత్రులు. యుద్ధాలనించి, ముష్టివాళ్ళనించి, విప్లవాలనించి, అనాథల నించి, అశాంతి నించి, సత్యాన్నించి మిమ్మల్ని కాపాడుతారు వీళ్ళు.

వీళ్ళందరి అధ్యక్షుడూ మీ దేవుడు. మీ డబ్బుకి దాసుడు. మీ నంగి పూజలకీ స్వార్థ ప్రార్థనలకీ వశ్యుడు. దొంగభక్త పరాధీనుడు.

ఇన్ని బాంబులు కురుస్తున్నా, ఇన్ని మర ఫిరంగులు మోగుతున్నా, ఇన్ని చెరసాలలు నిండుతున్నా, ఇన్ని విప్లవాలు జరుగుతున్నా ఇంకా విశదం కాదా మీకు – పాత పద్ధతులు, విశ్వాసాలు, ధర్మాలు అన్నీ ఓ మూల నుంచి కూలిపోతున్నాయని!, ఇంక లాభం లేదనీ మీ ఆటలు యింక సాగవని!

ఈ విధ్వంసం అనంతరం నవ ప్రపంచ నిర్మాణ కర్తల ఉత్సాహంతో కంఠం కలిపి పాడుతున్నాడు శ్రీ శ్రీ.

ఏ లోకంలో అన్యాయాలు, అధికారాలు, ఏడుపులు, క్షామాలు, యాచకా, క్షుద్ర కవిత్వాలు, శిక్షణలు, *scandals* లేనో ఆలోకాన్ని *dream* చేస్తున్నాడు యీ కవి.

మీ ఆనందంకన్న ఇతరుల క్షోభ సంతృప్తినిచ్చే మీకు, నరకమంటే అట్లాంటి లోకం.

శ్రీ శ్రీ ఎందుకు నచ్చుతాడు?

ఇంకా రాత్రి చీకట్లో, లోకం నిద్రలో భయంకర స్వప్నాలు కంటో, దీనంగా పలవరించే సమయాన ఉషాగమనాన్ని గుర్తించి స్వాగతమిచ్చే వైతాళికుడు శ్రీ శ్రీ.

దేవుడు, అధికారాలు, పాతర్లు, సౌఖ్యాలు, నీతులు, స్వర్గం, మర్యాదలు మూటకట్టుకుని కులికే మీకు అర్థంకాని బాధ, మరణం, దరిద్రం, అవిశ్వాసం, అశాంతి ఇవన్నీ అర్థంకాక గట్టిగా సృష్టినే ప్రశ్నిస్తున్న యువకుల లక్షకంఠాల్ని ఏకం చేసి పలుకుతున్నాడు శ్రీ శ్రీ.

మీ కెందుకు లెండి. పట్టుదిళ్ళలో తలలు దూర్చి, భాగ్యవంతుల పాలిటి ఈశ్వరుడిమీద స్తోత్రశ్లోకాలు చదువుతూ – "*All is well with the world*" అనుకుంటో నిద్రపొండి.

నిర్భాగ్యులం కొందరం మాకు –

"అన్నీ సమస్యలే, సందేహాలే."

"ఏవో, ఏవేవో, ఏవేవో, ఘోషలు వినబడుతున్నాయ్! గుండెలు అవిసిపోతున్నాయ్!"

మీకు కవిత్వం కావాలా?

అరుగో ఆ మూల పాతగోరీలకేసి మొహాలు తిప్పుకొని నగీషీలు చెక్కుతున్నారు – పాత పదాలకీ, ఊహలకీ చిత్రికలుపట్టి – ప్రేయసి మొల్లకన్నులమీద పద్యాలు అల్లుతున్నారు – రామాయణాలూ, శర్మిష్ఠలూ, వృద్ధ మునులు వ్రాసి అర్పిస్తున్నారు, "భారతి"కి నైవేద్యంగా.

వాళ్ళలో చేరండి. వాళ్ళ ధైర్యవచనాలను విని మళ్ళీ నిద్రపొండి.

"రాబందుల రెక్కల చప్పుడు పయోధర ప్రపంచ ఘోషం. ఝంఝానిల షడ్జధ్వానం" విని తట్టుకోగల చావ వుంటే ఈ పుస్తకం తెరవండి.

బెజవాడ,
17–7–40

చెలం

మహాప్రస్థానం

అంకితం

(కొండెపూడి జనార్దనరావు గారికి)

తల వంచుకుని వెళ్ళిపోయావురా, నేస్తం!
నెలవంకలా నవ్వుతున్నావనీ...

తల పండిన వేళ కూడా సాగనీ తోడిగా,
పది వేదన పలుకు పలుకు కాగా,
అటు చూస్తే, ఇటు చూస్తే ఎవరూ
చిరునవ్వు, చెలిమి మా ఇద్దరి-
మధురిమ తనం, కటువు తనం నీ
సుకుమారపు స్నేహమాధుర్యాన్ని గంగం చేస్తే,
అటు పోతే, ఇటు పోతే ఎంతో
ఆనందాల, ఆలింగనాల ప్రాణి,
ఒక్క క్షణం కాని వేడుకోలాడని, మాడుకోలాడని
వెక్కి వెక్కి ఏడుస్తూ వెళ్ళిపోయావురా, నేస్తం!
తల వంచుకుని వెళ్ళిపోయావురా, నేస్తం!

కాలగర్భంలో కలసిపోయేటి నీ
స్మృతి చిహ్నం ఇక ఏది నాకు
తల వంచుకునే వెళ్ళిపోయావురా, నేస్తం!
పలకరింపులనే పక్షి వలె వేస్తూ...

అదిగదిగదిగో తొలి సంధ్యానే
ఆనాడే నాకు స్వప్న ప్రపంచం,
తొంగి చూస్తున్న కదిలే గలానే
నంద తారల మెరుపుల మధ్య తొలిసారిగ
అంత భావంత రంగు సోమసుధాసవం
దిన్ని విరుచుకుంటూ చిల్లుకొన్నాను, నేస్తం!
ఎంత అన్వేషణం చేశాను, నేస్తం!
ఎన్ని ఆశలు నీ కోసం పెట్టుకుని,
ఎన్ని కలలు నీ కళ్ళల్లో తెరచి చూశాను.
అన్నీ ఇన్నీ చేశాను, నేస్తం!
ఎంత పాటలుగా చేరావన్నా, నేస్తం!

వరంప్రదంలా మనం పొందాం
నిన్నగాక మొన్న మాట్లాడుకున్నట్టుంది!
రాత్రి నాకే నవ్వు పోయిన్న పరిస్థితులు
కలకలలాడించిన నీ నవ్వు
కనుల కాంచిన కరిగి పోయిందా ఇంతట్లోనే
ఏదో చెప్పాలని మొదలెట్టిన మనం
"కథలని" సంచలన చేస్తున్న చరణం

జ్ఞాపకం ఉందా?
చిన్నప్పుడు సముద్ర తీరాలవెంట
ఎన్ని పిచుక గూళ్ళనూ కట్టించే?
సాగి వస్తోన్న సముద్ర కెరటాలా ఆవిరాయే,
ఆకలీ, నిద్రా లేక;
ఎక్కడ ఉన్నామో, ఎక్కడికి పోవాలో తెలియని
ఆవేశంతో,
మొక్కలుగా అరణ్యాలను తెగ్గొట్టి
ఎక్కడికో పోతున్న మనమిద్ద
తొక్కిపట్టి నిలబెట్టిన కాలం
ఎన్నెన్ని వసంతాల వృత్తాన్నలు మూయించింది,
ఎన్నెన్ని వర్షరాత్రి పొద్దులను కప్పించింది,
కలలను పోగులనూ, గాయాలనూ కప్పి,
నవ్వించినా, ఏడిపించినా మనమిద్ద!
మనసు నిన్ను చిత్రాలు గీయాలనిపించి,
రోజుకొక తీర్పులను కాలం తీర్పులుగా చెప్పి,
మనోక్షేత్రం గుండె కోవెలలలో,
గుండెలలో కన్నీళ్ళ ప్రవాహం చేసి,
మా తాతల ప్రేమగాథల వన్నెలు

[illegible]
తలచుకున్నప్పుడల్లా
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] నేస్తం! [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
ఎవరి కనులలో నీళ్ళు!
ఎవరి [illegible]!
ఎవరిది ఈనాడు, నేస్తం!

ఏ దరుల పోయావో నేస్తం నువ్వు?
ఎవ్వరూ నిన్ను స్మరించనివారు లేరే!
ఎవరికి కావాలి, నేస్తం! నువ్వు
తాలిపం ఆగక ఒక మాటైనా విని ఉంటే,
కనబడని లోకాన నిన్ను కలుపుకొస్తే?
అందనిదెక్క నిన్ను సంప్రీతిస్తే, నిముషం తృప్తే!
ఎవరికి కావాలి నా నేస్తం?
ఏ దరుల పోయావో నేం నువ్వు?
మా బరువ తగ్గగా మా బరువు!
మా బరువు మీద తగిలించుకున్నాం!
మా కాళ్ళకు రెక్కలు మొలిచాయి,
మా నెత్తిన తామర్ల వాన!
మమ్మల్ని నువ్వు మరిచిపోలేవు!

లేదు, నేస్తం! లేదు...
నా హృదయం మమ్మల్ని వదలలేదు!
నిరుపేదల కన్నీటి జలాంతరం
నా వల్లనే నేర్చుకుంటున్నాను!
ప్రతి కాలం చుక్కల బలం మాకు తెలుసు,

ప్రయాణం వేసినవే అయినప్పటికీ!
నీ సాహసం ఒక ఢంకారావం!
నీ జీవితమే ఒరవడి!
నిన్ను వదలిన తోరణం
నేడు అంతటా కానక వచ్చును.

కావున మా నిరాశామహామమతల
శకునం శంఖం పూరిస్తున్నాను!
ఇక్కడ నిలబడి నిన్ను
ఇలాగ ఆహ్వానం చేస్తున్నాను!
అంకుశాల బాణశాస్త్రం!
ఆవేశంబు నాకా!
ఇలా బాట నీ కోసం
ఇదే నా మహాప్రస్థానం!

—1938

— • —

మహాప్రస్థానం

మరో ప్రపంచం,
మరో ప్రపంచం,
మరో ప్రపంచం పిలిచింది!
పదండి ముందుకు,
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం పైపైకి!

కదం త్రొక్కుతూ,
పదం పాడుతూ,
హృదంతరాళం గర్జిస్తూ—
పదండి పోదాం,
వినబడలేదా
మరో ప్రపంచపు జలపాతం?

దారి పొడుగునా గుండె నెత్తురులు
తర్పణ చేస్తూ పదండి ముందుకు!
బాటలు నడచీ,
పేటలు కడచీ,
కోటలన్నిటిని దాటండి!

నదీ నదాలూ,
అడవులు, కొండలు,
ఎడారులా మనకడ్డంకి?

పదండి ముందుకు!
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం, పైపైకి!
ఎముకలు కుళ్ళిన,
వయస్సు మళ్ళిన
సోమరులారా! చావండి!
నెత్తురు మండే,
శక్తులు నిండే
సైనికులారా! రారండి!
"హరోం హరోం హర!
హర! హర! హర! హర!
హరోం హరా" అని కదలండి!
మరో ప్రపంచం,
మహా ప్రపంచం
ధరిత్రి నిండా నిండింది!

పదండి ముందుకు!
పదండి త్రోసుకు!
ప్రభంజనంవలె హోరెత్తండీ!
భావవేగమున ప్రసరించండీ!
వర్షుకాభ్రముల ప్రళయఘోషవలె
పెళపెళ పెళపెళ విరుచుకుపడండి!
పదండి,
పదండి,
పదండి ముందుకు!
కనబడలేదా మరో ప్రపంచపు
కణకణ మండే త్రేతాగ్ని?

ఎగిరి, ఎగిరి, ఎగిరి పడుతున్నవి
ఎనభై లక్షల మేరువులు!
తిరిగి, తిరిగి, తిరిగి సముద్రాల్
జలప్రళయ నాట్యం చేస్తున్నవి!
సలసల క్రాగే చమురా? కాదిది
ఉష్ణరక్త కాసారం!
శివసముద్రమూ,

నయాగరా వలె
ఉరకండీ! ఉరకండీ ముందుకు!
పదండి ముందుకు!
పదండి త్రోసుకు!
మరో ప్రపంచపు కంచు నగారా
విరామ మెరుగక మ్రోగింది!

త్రాచుల వలెనూ,
రేచుల వలెనూ,
ధనంజయునిలా సాగండి!
కనబడలేదా మరో ప్రపంచపు
అగ్నికిరీటపు ధగధగలు,
ఎర్రబావుటా నిగనిగలు,
హోమజ్వాలల భుగభుగలు?

— o —

12-4-1934

జయభేరి

నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధ నొక్కటి ఆహుతిచ్చాను!

నేను సైతం
విశ్వవృష్టికి
అశ్రు వొక్కటి ధారపోశాను!

నేను సైతం
భువనఘోషకు
వెర్రిగొంతుక విచ్చి మోశాను!

× ×

ఎండకాలం మండినప్పుడు
గబ్బిలం వలె
క్రాగిపోలేదా?

వానకాలం ముసిరి రాగా
నిలువు నిలువున
నీరు కాలేదా?

శీతకాలం కోతపెట్టిన
కొరడా దెబ్బ,
ఆకు రేగా తెక్క రేగానా!

× ×

నే నాకున్న
నువ్వు తోడైతే-
చంద్ర కాంతులు, నూతన పుష్పాలు, పులకింతల
హేలా విలాసం
ఝల్లున వస్తాయి!

నింగి నుండి జారిన మంచు
రంగు రంగుల పువ్వుల్లో
గాలి, నెమలి ప్రకృతి అంతా
పాట పాడాయి!

పక్షుల్ని పలికే పాటలు,
నిశ్శబ్దంగా ఎదలో
మన ప్రపంచం ఇకనుండి ప్రకృతి స్వర్గం!
× ×

నే నొక్కణ్ణే ధాత్రి నిండా
నిండి పోయాను—
నా కుహూరుత శీకరాలే
లోక [illegible] ఝల్లు లాడే
ఆ మహోగ్రపు [illegible] విస్తాను!

× ×

నేను సైతం
ప్రపంచాబ్జపు
తెల్లరేకై పల్లవిస్తాను!

నేను సైతం
విశ్వవీణకు
తంత్రినై మూర్ఛనలు పోతాను!

నేను సైతం
భువనభవనపు
బావుటానై పైకి లేస్తాను!

— ० — 2-6-1933.

ఒక రాత్రి

గగనమంతా నిండి, పొగలాగు క్రమ్మి
బహుళ పంచమి జ్యోత్స్న
భయపెట్టు నన్ను

ఆకాశపుటెడారి నంచులను, అదుగో!
ఒక తేలు కొండెత్తి ఇసుకలో పాకేను!

గాలిలో తేలాడు నీరదశకలాలు
దెయ్యాల కన్నులవలె నన్ను చూచుచున్నాయి!

ఏ లోతు, ఏ లోతు నా గుండె సాగరము!
ఎంతెత్తు పర్వతము కదలని కాంక్ష!

ఆకాశపుటెడారిలో కాళ్ళు తెగిన
ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి!

విశ్వమంతా నిండి, వెల్లువై క్రమ్మి-
బహుళపంచమి జ్యోత్స్న భయపెట్టు నన్ను!

—o—

12-8-1933

గంటలు

పుష్పాలవలెను, పక్షులవలెను,
నక్షత్రాలవలెను, నిర్ఝరాలవలెను,
వనితలవంటివి, సముద్రతరంగాలా,
అద్భుతవేదంలా, అగ్నివంటిదా,
ప్రపంచమంతా ప్రతిధ్వనిస్తూ
గంటలు! గంటలు! గంటలు! గంటలు!
గంటలు! గంటలు!
గణగణ గణగణ గణగణ గంటలు!
గణగణ గణగణ
గంటలు! గంటలు!

వసంతసమయంగా, సరసానసమయంగా,
ఎద్దెలసమయాన, ఎల్లసమయాన,
సర్గుసమయంగా, జాతిజాతిగా,
అనంతకాలమున, అనాద్యసమయాన,
ఒకసారి ఆవైపు, ఒకసారి ఈవైపు
గంటలు! గంటలు!
గంటలు! గంటలు!

సింగముల వాహనా, సివంగి వాహనా,
శ్రీరంగి వాహనా, సారంగి వాహనా,
హంసముల వాహనా, సర్పముల వాహనా,
గ్రామాల మలుపుల్లో, ఇరుగాల మలుపుల్లో,
పంటల పొలాల్లో, తోటల పొలాల్లో
నానానాగ కాకా
కాకా నానా నానా
గంగమ్మ! గంగమ్మ!
గంగమ్మ! గంగమ్మ!

కొల్లగాదలు, కోటానుకోట్లు,
తోటల్లో పల్లెల్లో, తోలంగ్య కథలు,
నెలవుని పండగలు, పబ్బాలు, సంబరాలు,
పాటలు ఉత్సవాలు ప్రతి గ్రామములలో,
నాట్యకళలలో, నాట్యకళలలో
గంగమ్మ! గంగమ్మ!
గంగమ్మ! గంగమ్మ!

ఉత్తర మంటూ, దక్షిణ మంటూ,
ఉదయాస్తమయ మంటూ, ప్రళయ మంటూ,
వెన్నెల లనకా, చీకటి లనకా,
మంచు బిందులు, జడిలు, పడిలు,
ఎప్పుడూ, ఇప్పుడూ, అప్పుడూ మ్రోగెడు
గంటలు! గంటలు! గంటలు! గంటలు!
గంటలు! గంటలు! గంటలు! గంటలు!
గణ గణ గణగణ గంటలు! గంటలు!
గణగణ గంటలు!
గంటలు! గంటలు!

(E.A. Poe వ్రాసిన The Bells కనుసరణము)

— o — 18.2.1934

ఆకాశ దీపం 18

గదిలో ఎవరూ లేరు.
గది నిండా నిశ్శబ్దం.
సాయంత్రం అవుతున్నది.
గదిలోపల ఒకమూలనుంచి [illegible].
సుగంధ పరిమళాల కెరటాలు
కనుచూపులకందని దూరాలకి
మాయమైన మాపులవంతెన
మాయమైన గది.
గదిలోపలి నిశ్శబ్దపు అలలు.
దూరాన ఎంత దూరాన
వీణల ఒక మీటు
మధుర మాధుర్యాల వెల్లువగా వచ్చి
గదిని తలపోతల నెరవేరింపులతో నింపుతున్నది.

ఒక మధుర స్వప్నం వచ్చి
కనురెప్పలు తడుతున్నది
ఆ గదిలోని ఆ తలపులు.
అనంతం ఈ గదిలో
మానవత్వ మాధుర్యం నిండి ఉన్నది.

ప్రియతముల పనులకు ప్రాపుగను
పలు దిక్కుల మాస్తున్నది.
యాకిలి నానుల
సింహాసనాల నిలు మున్నది.
కత్తి గంటలు మాటక
నెత్తురి ఆముప్పుగానున్నది.
ప్రియతముల నిజం
పలు దిక్కుల మాస్తున్నది ఆదర్శం.

ఒక తొంగి చూపుగా ఆదర్శం
ఆకాశ పొరలను ఛేదించింది.
నా జాలి చేతుల పోషించింది.
(సౌకమా నాకూ చెప్పవు సౌకర్యాలు)
ఆకాశపు అడవుల మధ్య పాడింది.
ఒక్కే తెలిసింది తెలుసం, ఆదర్శం.
ఆకాశపు అద్భుతగానాలు వినిపించింది.
ఆదర్శం ఇల తెలిసింది.
పాపం మాయని తెలిసింది.

— • —   7.3.1934

ఋక్కులు

కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్ళా –
హీనంగా చూడకు దేన్నీ!
కవితామయమేనోయ్ అన్నీ!

రొట్టెముక్కా, అరటితొక్కా, బల్లచెక్కా –
నీ వేపే చూస్తూ ఉంటాయ్!
తమ లోతు కనుక్కోమంటాయ్!

తలుపుగొళ్ళెం, హారతిపళ్ళెం, గుర్రపుకళ్ళెం –
కాదేదీ కవిత కనర్హం!
ఔనౌను శిల్పమనర్ఘం!

ఉండాలోయ్ కవితావేశం!
కానీవోయ్ రస నిర్దేశం!
దొరకదటోయ్ శోభాలేశం?
కళ్ళంటూ ఉంటే చూసీ,
వాక్కుంటే వ్రాసీ!
ప్రపంచమొక పద్మవ్యూహం!
కవిత్వమొక తీరని దాహం!

—०—

14. 4. 1934.

అవతారం

యమునని మనీషపు బాధా పూంచాల
మబ్బు పాటున
చెక్కు చెదరాయి!

నరక బాధప్పు జాలిల మబ్బుల
గాలి సు త్రెంచను
ఉరితి పడ్డాయి!

ఉదయ సూర్యుని సప్తాశ్వములు
సురగా ఇత్తి
పరుగా పెట్టాయి!

కనక కశ్యపు రంగ సింహం
చూపుల కత్తి
అవ్వ తింటంది!

ఇంద్ర దేవుని మరపు దేశపు
పొంకరి సూత్రం
గనాలే చెరించి!

సంధ్యాకేళుల రంగే వేస్తూ,
సంగతులను
కదిలి గెంతేరు!

అది సాకార వేద వేద్నల
ఘుఘుఠిస్తూ,
కార సాహలో!

ప్రకల వత్తి
ప్రణవి నాస్వలు
కొత్త సృష్టిని స్వప్నించింహాలు!

— ౦ —

14.4.1934.

బాటసారి

కూటి కోసం, కూలి కోసం,
పట్టణంలో బ్రతుకుదామని-
తల్లి మాటలు చెవిని పెట్టక
బయలుదేరిన బాటసారికి,
మూడు రోజులు ఒక్కతీరుగ
నడుస్తున్నా దిక్కు తెలియక-
నట్టనడి సముద్రపు నావ రీతిగ
సంచరిస్తూ, సంచలిస్తూ,
దిగులు పడుతూ, దీనుడౌతూ
తిరుగుతుంటే-
చండచండం, తీవ్ర తీవ్రం
జ్వరం కాస్తే,
భయం వేస్తే,
ప్రలాపిస్తే-
మబ్బు పట్టి, గాలి కొట్టి,
వాన వస్తే, వరద వస్తే,
చిమ్మ చీకటి క్రమ్ముకొస్తే
దారి తప్పిన బాటసారికి
ఎంత కష్టం!

కన్నీళ్ళ వానలో నిలిచి పోయి
చెక్కిళ్ళన్నీ తడిసి ముద్దై
చెదిరిపోతున్నా...?

ఎంత నిష్ఠురంగా నన్ను
వెలిగించి కాంతి వెళ్ళగా,
నా సూర్యుల గ్రుడ్డి నవ్వే
శూన్యతను బంధించగా,
రాత్రి, సన్నని దారి చూపక
నాలో పొడి గుండె బాధగా,
తల్లి ఇచ్చే పెద్ద ప్రాణం
చెల్లెలి ఆశల గొంతు కోయగా,
పెద్ద సొంత చిన్ని చిరునవ్వు
తమ బతుకుల, కలల కలలు -
తల్లికి!
చెల్లెళ్ళకి,
చిన్నారి వాడి కోసం
ఎంత కష్టం!

అకట ప్రయాణమున కవి హృదయా!
శ్రుతి లోకపు లాగిన గూడాలు
ఘూర్ణిత శంఖాలు;
నాన పెట్టిన సముద్రాల ఒక
తెలుపు మెరిసింది;
నీలి ఆకాశాన తెరలు తొలగ్గా
కాంతి కాసింది;
విరిసిన సముద్రపు నురుగు వంటి
నీలి ఆకాశపు తెల్ల బింబాలు;
మాయ చేసి కన్నె చరణాల
తళుకు వాణాల్ని ఆలకించండి!
ఏ దేవుని పక్షిరెక్కలు
పాల కడలి కెరటాల తరంగం!

— శ్రీ — 18-5-1934

ఆశాదూతలు

స్వర్గాలు కరిగించి, స్వప్నాలు పలికించి,
రచించారు రక్తాలు, రాజ్యాలు కదిలి-
ఒకటే మాటిప్పుడు నిక్కమని!
మోహాలు పండించి, ద్రోహాలు మండించి,
కొలిమి నిప్పులు కుమ్మి, విలయాలు మాన్పి-
ఒకటే దక్షిణ దిక్కు!
ప్రాకారముల దాటి, ఆకాశముల మీటి,
లోకాల ఘూకాల బాకాల గానించి,
ఒకటే దీవెన!

సింహాల జ్యోత్స్నలు, సంగార సమరాలు,
సాంద్ర బంధన బద్ధ సవరించు ఒకటే
పరమపదమే!

మానవ సౌఖ్య సామ్రాజ్య దూతలు, కవు-
లు ప్రవక్తలు గాయకులై, తరగలై, తాపసులై
పవిత్రులు, సంయమను పాదగులై సాగిరి!

1-6-1934

భూతాల్ని, యజ్ఞోపవీతాల్ని,
వైప్లవ్యగీతాల్ని నేను!
స్మరిస్తే పద్యం,
అరిస్తే వాద్యం,
అనలవేదిక ముందు అస్రనైవేద్యం!

లోకాలు, భవభూతి శ్లోకాలు,
పరమేష్ఠి జూకాలు నా మహోద్రేకాలు!
నా ఊహ చాంపేయమాల!
రసరాట్ప్రియశాల!
నా ఊళ కేదారగౌళ!

గిరులు, సాగరులు, కంకేళికా మంజరులు,
ఝరులు నా సోదరులు!
నేనొక దుర్గం!
నాదొక స్వర్గం!
అనర్గళం, అనితరసాధ్యం నా మార్గం!

1-6-1934

శైశవ గీతి 29

పాపం, పుణ్యం, ప్రపంచమార్గం-
కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలూ
ఏమీ ఎరుగని పూవుల్లారా!
అయిదారేడుల పాపల్లారా!

మెరుపు మెరిస్తే,
వాన కురిస్తే,
ఆకసమున హరివిల్లు విరిస్తే
అవి మీకే అని ఆనందించే
కూనల్లారా!

అచ్చటి ఇచ్చటి కథలను వింటూ
ఇచ్చ వచ్చినటు లెగురుచు ఆడే,
ఊయల లూగే ఎగురుచు తూగే
శిశువుల్లారా!
శిష్టుల్లారా!

గరిక పచ్చ మైదానాల్లోనా,
తామర పూవుల కోనేరులలో,

సంఘ వేదనల, వాస్తవ ద్వేషాల,
పంక్తి సంఘటన, పర్ణ శాలిక,
దేవ స్థానాల, కవి చైతన్యాల,
సాహిత్య ప్రియుల, పాలు ముగ్ధుల,
నక్షత్ర యాత్ర పక్షి యాత్ర
విశ్వ రూపాంతర ప్రవాహ స్వరూపం
పరమార్థము
ఓ విధి వైచిత్ర్యమా!

ఆహా! ఆహా సమస్త విశ్వం!
ఆహా ఆనంద హృదయ వికాసము!
ఆనందం మెరుపుల పరుగు
కళ్ళు చూస్తే విశ్వ ప్రపంచము!
మనుష్యుల తాకిడి నశించు గాలం
సంస్కారం తెలియని,
కలుషిత హృదయాల ఇళ్ల
కొత్త ప్రపంచం కనరాని,
నిత్యం, మలినం, దుఃఖం, విషం
నిండి ఉన్న సమాజం,

సర్వస్వ కానుకల నరమున్న మేధములు,
శిథిలాల నిరత శ్రీ సంపదములు,
పరివర్తించె నైసర్గికాలం
వసూలు తాళాల డాంకుల మూలకల
శ్రీకారాలు ఎవి ఆ సంధ్యల్లో!
సైరాళ్ళ వాన్ని ఎప్పుడు చూడా
ఇక వింటాం పలిసించు నింకై!
ఎప్పుడు చూడా సైరాళ్ళ వాగే
గాలుల వీలను, పూర్వుల పూలను!
నాకు కనంపని నానా భారత
అనేక వర్ణాల, అనంత ఆశయాల,
దిక్కు దిక్కులా దివ్యశోభయముల
ఆశల పిలిపి పోరాటమే! ఇది
ఆశల కూడా ఎదురుచూసే వారిని!

నా గళ నైవేద్య రాగ మంజుల
ప్రతిధ్వనుల వై,
తెలియని బాల్యపు వెలిసిన పటముల
భవ్యల కాగం,

[illegible]
కదలే గాలికి కొమ్మలు ఊగిస్తూ,
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
నను చూస్తుంటే నవ్వొస్తుందా?
[illegible]
[illegible]
ఇది నా లోకం, ఏమంటావు?

— o —   9-6-34

అవతలి గట్టు

— ఇవేమిటోయ్ వింత ధ్వనులూ?
— సంఘర్ష ఘోష[?]!

— ఇవేమిటోయ్ అగ్నిజ్వాలలు?
— తెరించ పోక[?]!

— అవేమిటోయ్ రంగుల నీడలు?
— పాపం, పుణ్యం!

— ఎవరికి తెలుసోయ్ నీ దారి[?]?
— అవతలి గట్టున!

—o— 16-6-34

సాహసి 34

ఎగిరించకు లోహవిహంగాలను!
కదిలించకు సుప్త భుజంగాలను!
ఉండనీ,
సుప్తిస్థ సమాధులంలో!
మనో నర్తితంలో!

అంతరాళ హృదంతర
ప్రాంతరాలనా నీ విహారం?
ముళ్లదారినా నీ సంచారం?

పలికించకు కళానవ్య మృదంగాలను!
తెరిపించకు శాంత తరంగాలను!
కన్యకలంలో దీపం చెప్పకు!
మంత్రనగరి సరిహద్దుల మెప్పకు!

—o— 9-7-34

కళారవి 35

పోనీ, పోనీ,
పోతే పోనీ!
సతుల్, సుతుల్, హితుల్ పోనీ!
పోతే పోనీ!

రానీ, రానీ,
వస్తే రానీ!
